# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 67 | శనివారం, 23 నవంబర్ 2024 | పేజీలు: 06 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com




## మోడీ వల్లే అదానీ దురాగతాలు పెరిగిపోతున్నాయి

బీజేపీ అధికారంలోకి వచ్చాక ధనికుడు, పేదలు అనే వ్యత్యాసం పెరిగింది

అమెరికా అదానీ కుంభకోణం బయటపడింది

అర్హత లేకున్నా అదానీ కంపెనీలు రుణాలు పొందాయి

అదానీ అరెస్ట్ అయితే మోడీ రాజీనామా చేయాల్సిందే

టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

2



## 'ది సబర్మతి రిపోర్ట్'కు ట్యాక్స్ మినహాయించాలి

- కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసిన సినిమా ఇది
- సబర్మతి వంటి సినిమాలు మరిన్ని రావాలి
- జీవీకేమాల్‌లో 'ది సబర్మతి రిపోర్ట్' మూవీని వీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్

2



ఫార్మారంగంలో 12,490 మందికి ఉద్యోగ అవకాశాలు

# తెలంగాణలో రూ. 5,260 కోట్ల పెట్టుబడులు..



### దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు

సీఎం రేవంత్‌రెడ్డితో 'ఫార్మా' ప్రతినిధుల భేటీ

గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు ప్రభుత్వంతో ఒప్పందాలు

పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు

ప్రజాస్వరం,తెలంగాణ బ్యూరో :

దేశంలో పేరొందిన ఫార్మా కంపెనీలు హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమ కంపెనీల కార్యకలాపాల విస్తరణతో పాటు కాలుష్య రహితంగా ఏర్పాటు చేసే గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సంప్రదింపులు జరిపారు. ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీల ప్రతినిధులు, టీఎస్ఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులు తమ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ఎంవోయూలపై సంతకాలు చేశారు. ఈ ఆరు కంపెనీలు కలిసి దాదాపు రూ.5260 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. వీటి ద్వారా ఫార్మా రంగంలో 12490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే ప్రభుత్వం గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాన్ని కేటాయించనుంది. ఎంవోయూల ఒప్పందాల ప్రకారం ఎంఎస్ఎన్ లాబోరేటరీ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ నెలకొల్పనుంది. లారస్ ల్యాబ్స్, అరబిందో ఫార్మా ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ పార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్స్టన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపించనుంది. డాక్టర్ రెడ్డీస్ లాబ్స్ మిగతా 2లో..

## అదానీతో రేవంత్ దందాను రాహుల్ సమర్థిస్తారా?

పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని రాహుల్ గాంధీ ప్రసంగాలు

కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు విరాళం తీసుకుంది

రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా?

ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు.. గల్లీలో మాత్రం అదానీ మంచోడా?

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రజాస్వరం,తెలంగాణ బ్యూరో :

తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మిగతా 2లో..

## తప్పులు చేసి నీతులు చెబుతారా?

### ఖమ్మంలో హరీశ్‌రావు పర్యటన ఓ జోక్

పువ్వాడ అజయ్‌కు ఏమీ కనబడవు.. దమ్ముంటే నాతో రండి.. కలిసి నడుద్దాం

2

ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి

రాజ్యసభ ఎంపీ రేణుకా చైదరి




## బోనస్ మాట బోగస్‌గా మారింది

కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది

మార్కెట్‌లలో ఇప్పటి వరకు మద్దతు ధర రాలేదు

కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

2





## మరికొన్ని డాక్యుమెంట్లు ఇవ్వండి

వాటి ఆధారంగా జస్టిస్ పీసీఘోష్ కమిషన్ నివేదిక

నీటిపారుదల శాఖకు కాళేశ్వరం కమిషన్ ఆదేశం

ఈనెల 25న కాళ్ళేశ్వరం కమిషన్ తదుపరి విచారణ

2

## మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది

అక్రమ నిర్మాణాలు తొలగించడం, కొత్త నిర్మాణాలు అడ్డుకోవడమే మా బాధ్యత

అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు.. పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదు

మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుంది

హైడ్రా కమిషనర్ రంగనాథ్



2

## స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి..


ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సంచలన తీర్పు

పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై విచారణ

పదో షెడ్యూల్ ప్రకారం స్పీకర్ తీసుకోవచ్చని సూచన



2



2

## భారతీయ సంస్కృతిని పటిష్ఠం చేయాలి

దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాలి

రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమం ప్రారంభం



## భారతీయ సంస్కృతిని పటిష్ఠం చేయాలి

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్‌మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ‘2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది’ అని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ మాట బోగస్‌గా మారింది

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



కాంగ్రెస్ పార్టీ రైతుల ధాన్యం అమ్మకాలపై రివ్యూ చేయడం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేవలం ఎక్కడెక్కడ తక్కువ మందు అమ్ముతున్నారని దానిపై మాత్రమే రివ్యూలు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఎన్నికల ముందు బోనస్ ఇస్తామని ఇచ్చిన వాగ్దానం అంతా బోగస్‌గా మారి పోయిందన్నారు. ఖమ్మం జిల్లాలో రెండు రోజులపాటు హరీష్‌రావు పర్యటన నేపథ్యంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌ని సందర్శించారు. అక్కడ పత్తి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో పత్తి రైతులు పెట్టుబడిన రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సీజన్‌లో కింటా పత్తికి 6000 6500 మధ్య మాత్రమే వచ్చిందన్నారు. ఎంఎస్పీ 7500 ఉంటే ఆ ధర ఎందుకు రైతుకు పలకడం లేదన్నారు. తేమశాతాన్ని ఇనాం ద్వారా చూడండి రైతుకు మద్దతు ధర ఇవ్వండన్నారు. కాంగ్రెస్ ప్రాధాన్యత మొత్తం కూడా మద్యం అమ్మకాలపైనే ఉంది కానీ రైతులపై లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తాగించేందుకు ఎక్కడెక్కడ తక్కువగా తాగుతున్నారు రివ్యూలు మీటింగులు చేసి తెలుసుకుంటున్నారు అని మండిపడ్డారు. కానీ వడ్లు పత్తి మద్దతు ధరలపై ఎటువంటి రివ్యూ మీటింగ్‌లో చేసే తీరికలేదని విమర్శించారు. పత్తిని సీసీఐ కేంద్రాలు కొన్నది చాలా తక్కువగా ఉన్నదని, వ్యాపారులకు ఉన్నది ఎక్కువగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టమన్న సీసీఐ కేంద్రాలు ఎక్కడ ఎటుపోయాయని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బ్రహ్మాండంగా మాటలు చెబుతున్నారు కానీ, చేతల్లో లేదు అని హరీశ్‌రావు అన్నారు. ఆంధ్రా నుంచి వచ్చిన దళారులు వడ్లు కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటివరకు ప్రభుత్వం 19 మెట్రిక్ టన్నులు వడ్లు కొనుగోలు చేసింది వారికి బోనస్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కానీ ఆ బోనస్ అంతా కూడా ఇప్పుడు బోగస్ గా మారిపోయిందని హరీష్ రావు ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ఒకరిపై ఒకరుపై చేయి సాధించటం కోసం పోటీలు పడుతున్నారు తప్ప ప్రజల గురించి, అభివృద్ధి గురించి ఆలోచించడం లేదని హరీష్ రావు ఆరోపించారు. రైతులు పండించిన అన్ని పంటలకు 500 బోనస్ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.



## తెలంగాణలో రూ.5,260 కోట్ల పెట్టుబడులు..

(మొదటి పేజీ తరువాయి)

ఇంజెక్టబుల్, బయోసిమిలర్ల యూనిట్ ఏర్పాటు చేస్తుంది. హెటిరో ల్యాబ్స్ ఫినిషిడ్ డోస్, ఇంజక్టబుల్ తయారీ పరిశ్రమ నెలకొల్పనుంది. మరో నాలుగు నెలల్లో ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్ రెడ్డి, లారస్ ల్యాబ్స్ ఈడీ వివి రవికుమార్, గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్, ఎంఎస్ ల్యాబ్స్ సీఎండీ ఎంఎస్ఎన్ రెడ్డి, అరబిందో డైరెక్టర్ మదన్‌మోహన్ రెడ్డి, హెటిరో గ్రూప్ ఎండీ బి.వంశీకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మోడీ వల్లే అదానీ దురాగతాలు పెరిగిపోతున్నాయి

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ధనికుడు.. పేదలు మధ్య వ్యత్యాసం పెరిగిపోతుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మోడీ వల్లనే అదానీ దురాగతాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. అమెరికా అదానీ కుంభకోణం బయట పడిందని, మన రాష్ట్రంలో కొంతమంది పెద్దలకు ముడుపులు అందాయన్నారు. అర్హత లేకుండా అదానీ కంపనీ రుణాలు పొందిందని, అదానీ అరెస్ట్ అయితే ప్రధాని మోడీ రాజీనామా చేయాల్సి వస్తుందన్నారు. మోడీ వచ్చాకా.. అదానీ ఆస్తులు ఎలా పెరిగాయి..? అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం బాసటగా ఉండటం వల్లనే ఆస్తులు పెరిగాయని, అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలన్నారు. కేటీఆర్ కూడా స్కిల్ యూనివర్సిటీకి వంద కోట్లు ఇస్తా అంటే తీసుకుంటామని, అదానీ వంద కోట్లు స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చారన్నారు. చట్టానికి లోబడి వ్యవహరిస్తున్నామని, మేం కుదుర్చుకున్న ఒప్పందం చట్ట విరుద్ధం ఐతే వెనక్కి తీసుకుంటామన్నారు. రాహుల్‌గాంధీ జేపీసీ అడుగుతున్నారన్నారు. కేటీఆర్.. బీజేపీ వేరు కాదని, బీజేపీ.. బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే అన్నారు. కేటీఆర్‌కి సన్నిహిత ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా తమకు టచ్‌లో ఉన్నారని, చాలా మంది క్యూ కడతారన్నారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి నీ చూసి పార్టీ లోకి రావాలని చూస్తున్నారని, అనర్హత వేటు నిర్ణయం స్పీకర్ పరిధి అని, చట్టం ప్రకారం వ్యవహరిస్తారన్నారు. ఎవరెవరు పార్టీలో చేరతారనేది త్వరలోనే తెలుస్తోందన్నారు.

## స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి..

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబర్ 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది.



## ‘ది సబర్మతి రిపోర్ట్’కు ట్యాక్స్ మినహాయించాలి

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తోందని, ‘ది సబర్మతి రిపోర్ట్’ సినిమాకు ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్ జీవీకేమాల్‌లో ‘ది సబర్మతి రిపోర్ట్’ మూవీని బండి సంజయ్ పలువురితో కలిసి వీక్షించారు. ‘కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేసిన సినిమా ఇది. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ కాంగ్రెస్ చరిత్రను కనుమరుగు చేస్తూనే ఉంది. క్రికెట్‌లో పాకిస్తాన్ గెలిస్తే ఇండియాలో సంబురాలు చేసుకునే వాళ్లను ఏమనాలి? ఇండియా గెలవొద్దని కోరుకునే వాళ్లను ఏమనాలి? ఇప్పటికీ మినీ పాకిస్తాన్, మినీ బంగ్లాదేశ్, మినీ ఆఫ్ఘనిస్తాన్ బస్తీలున్నాయి. సమాజంలో ఇకనైనా మార్పు రావాలి. సబర్మతి వంటి సినిమాలు మరెన్నో రావాలి. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలి. కాంగ్రెస్ కార్యకర్తలంతా ఈ సినిమా చూసి వాస్తవాలు తెలుసుకోవాలి’అని బండిసంజయ్ హితవు పలికారు.

## మనసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న అక్రమ నిర్మాణాలు తొలగించడంతో పాటు, చెరువుల్లోకి కొత్త నిర్మాణాలు రాకుండా అడ్డుకోవడమే తమ బాధ్యత అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. చెరువులను పునరుద్ధరించాలంటే ఇళ్లను కూల్చాల్సిన అవసరం లేదన్నారు. చెరువులో నీటి విస్తీర్ణం, సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లు, విలేజ్ మ్యాప్‌లను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రంగనాథ్ మాట్లాడారు. ‘అమీన్‌పూర్ చెరువు తూములు మూసివేయడం వల్లే లేఅవుట్లు మునిగాయి. ఎఫ్‌టీఎల్ లెవెల్ పరిగణనలోకి తీసుకొని చెరువులు సర్వే చేయిస్తాం. తప్పుడు అనుమతులు ఇచ్చినవి, అనుమతులు రద్దు చేసిన ఇళ్లను మాత్రమే హైడ్రా కూల్చివేసింది. అనుమతులు లేకుండా ఉన్న ఇళ్లు.. పెద్దవాళ్లవైనా, పేదలవైనా కూల్చక తప్పదు. కొంతమందిపై చర్యలు తీసుకోవడం వల్లే హైడ్రా చేసే పని అందరికీ తెలిసింది. ప్రజల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లపై అవగాహన వచ్చింది.. దీనిపై చర్చ కూడా జరుగుతోంది. అక్రమ నిర్మాణాల విషయంలో.. మానవత్వంతో ఆలోచిస్తే సమాజమంతా బాధపడాల్సి వస్తుంది. కొన్నిసార్లు మనుసును చంపుకొని పని చేయాల్సి వస్తోంది. ఎఫ్‌టీఎల్ పరిధి నిర్ధరించాక ఏదైనా నిర్మాణం చేపడితే అలర్ట్ వస్తుంది. అక్రమ నిర్మాణాల నియంత్రణకు అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తున్నాం. ఇప్పటివరకు ఎన్నో ఆక్రమణలు జరిగాయి.. ఇకపై అలా జరగకుండా అడ్డుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం. హైడ్రా పనితీరు కారణంగా ప్రజల్లో అవగాహన పెరిగింది. చెరువులు ఆక్రమణకు గురికాకుండా స్థానికులు కూడా నిఘా పెడుతున్నారు’ అని రంగనాథ్ తెలిపారు.

## మరికొన్ని డాక్యుమెంట్లు ఇవ్వండి

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



కాళేశ్వరం కమిషన్ తదుపరి విచారణ సోమవారం నుంచి జరగనుంది. ఆ రోజు నుంచి రోజుకు 14 మంది చొప్పున క్షేత్రస్థాయి ఇంజినీర్లను కమిషన్ విచారించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ విచారణ చేయనున్నారు. అనంతరం ఐఏఎస్ అధికారులు, విశ్రాంత అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు. వారితోపాటు గుత్తేదార్లు, కమిషన్ ముందు అఫిడవిట్ దాఖలు చేసిన ఇతర వ్యక్తులను కూడా విచారించనున్నారు. బ్యారేజీల పనుల్లో సబ్ కాంట్రాక్టర్ల వ్యవస్థపై కమిషన్ దృష్టి సారించింది. అందులో భాగంగా క్షేత్రస్థాయి ఇంజినీర్ల నుంచి అవసరమైన సమాచారాన్ని రాబట్టనుంది. ఇంజినీరింగ్ అంశాలన్నీ పూర్తయిన తర్వాత ఆర్థిక అంశాలు, నిధులకు సంబంధించిన వాటిపై దృష్టి సారిస్తారు. కాగ్, విజిలెన్స్ నివేదికలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. అకౌంట్స్ సంబంధిత అధికారులను కూడా విచారణ చేయనున్నారు. మూడు బ్యారేజీలకు సంబంధించి మరికొన్ని డాక్యుమెంట్లు ఇవ్వాలని నీటిపారుదల శాఖను కమిషన్ ఆదేశించింది. కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన పలు అంశాలపై కమిషన్ ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చింది. ఎక్కడ ఏం జరిగింది.. లోపాలు ఏమున్నాయి.. ఎవరి ప్రమేయం ఉంది.. తదితర అంశాలకు సంబంధించిన ఆధారాలు లభించినట్లు సమాచారం. వాటన్నింటి ఆధారంగా జస్టిస్ పీసీఘోష్ కమిషన్ నివేదిక సిద్ధం చేయనుంది.

## తప్పులు చేసి నీతులు చెబుతారా?

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

బీఆర్ఎస్ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి మండిపడ్డారు. ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కొండలు.. గుట్టలు మింగిన వాళ్లు ఈ రోజు నీతులు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఒక మాట, కేంద్రంలో ఓ మాట మాట్లాడుతున్నారని.. సీఎంని, మంత్రులను కావాలనే విమర్శిస్తున్నారని ఆమె దుయ్యబట్టారు. శుక్రవారం హరీశ్‌రావు 8 గంటలకే మార్కెట్‌కి వెళ్లి పర్యటన చేయడం హాస్యాస్పదం. వ్యవసాయం గురించి తెలిసివాళ్లకు రైతులు ఏ సమయానికి మార్కెట్‌కు వస్తారో తెలుస్తుంది. మీకు ప్రాజెక్టులు, వాటి మీద వచ్చే కమిషన్ల గురించి మాత్రమే తెలుసు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. రైతులకు బేడీలు వేసిన వాళ్లు రైతుల గురించి మాట్లాడుతున్నారు.’’ అంటూ రేణుకా చౌదరి ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది. ఆ అప్పుల ఊబి నుంచి రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బయటకు తీసుకొస్తుంది. ఉద్యోగులకు మొదటి తేదీ నాడే జీతాలు చెల్లిస్తోంది. సుజాతనగర్‌లో నకిలీ విత్తనాలు రైతులను నష్ట పరిచిన కంపెనీ యాజమాన్యంతో వారందరికీ పరిహారం చెల్లించేలా చేశాం. కొత్తగూడెం విమానాశ్రయం ప్రాసెస్ నడుస్తుంది. త్వరలోనే ఎయిర్‌పోర్ట్ రాబోతుంది’’ అని రేణుకా చౌదరి తెలిపారు.



## అదానీతో రేవంత్ దందాను రాహుల్ సమర్థిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడారు. పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. “నీకిది, నాకది” అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు.. గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి...ఢిల్లీలో మరో నీతి? బీజేపీది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే, అదానీతో వ్యాపార సంబంధాలను రద్దు చేస్తామని కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటారు. మరి కెన్యా ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు రద్దు చేయటం లేదు? అదానీ నుంచి రూ.12,400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు. రాహుల్ గాంధీ వెంటనే మీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి అదానీతో ఒప్పందాలు రద్దు చేయమని ఆదేశించాలి. ప్రధానితో అదానీ దోస్తీని విమర్శించే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి అదానీతో దోస్తీ చేస్తే ఎందుకు ఊరుకుంటున్నారు? అదానీతో వ్యాపారం దేశానికి నష్టమని రాహుల్ గాంధీ అంటారు. మరి తెలంగాణకు ఏ విధంగా మేలు జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ హైకమాండ్‌ను కాదని తెలంగాణలో అదానీకి రెడ్ కార్పెట్ వేశారా? అలాగైతే కాంగ్రెస్ పరంగా అది చాలా నష్టం చేసే పని. వెంటనే రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా అదానీతో ఒప్పందాలను పునసమీక్షించాలని కోరారని కేటీఆర్ గుర్తు చేశారు. స్కిల్ యూనివర్సిటీకి విరాళం సరియైనదేనని రాహుల్ గాంధీ భావిస్తున్నారా? అదానీ అవినీతి పరుడని రాహుల్ గాంధీ అంటుంటారు. అలాంటి వ్యక్తితో వ్యాపారం ఎందుకు చేస్తున్నారు? ఇదంతా రాహుల్ గాంధీకి తెలిసే జరుగుతుందని భావిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారిపై వెంటనే చర్యలు తీసుకోండి. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన వంద కోట్లు వెనక్కి ఇవ్వండి. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రజలు వ్యతిరేకిస్తుంటే కాంగ్రెస్, బీజేపీ ఎందుకు నోరు విప్పడం లేదు? దేశం ప్రతిష్ఠ మంటగలిసిపోతే బీజేపీ ఎందుకు స్పందించటం లేదు? బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం నిజమైన పోరాటం చేస్తోంది. అదానీ వ్యవహారంపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# అవినీతికి పాల్పడిన వారిని వదిలి పెట్టను

## మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్

**చిన్న శంకరంపేట, నవంబర్ 21 (ప్రజాస్వరం) :**

అవినీతికి పాల్పడిన వారిని వదిలి పెట్టను అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. శుక్రవారం చిన్న శంకరంపేట మండలంలో 1 కోటి 68 లక్షలు రూపాయలు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు మాట్లాడుతూ పేదింటి ఆడ పిల్లలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ఒక వరం లాంటిదన్నారు. అభివృద్ధి అనేది మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తామని, ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోపే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ద్వారా చిన్నశంకరంపేట మండలంలో కోటి 60 లక్షల రూపాయలతో చెక్కులు పంపిణీ చేశామన్నారు. అలాగే సీఎంఆర్‌ఎఫ్ 6 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసినట్లు వివరించారు. 10 సంవత్సరాల పాలనలో చేసిన అవినీతిని బయటపెట్టి అవినీతికి పాల్పడ్డ సొమ్ము ప్రజలదని ఆ సొమ్మును ప్రజలకు అందే విధంగా చేస్తామన్నారు. అవినీతికి పాల్పడ్డ వారిని ఎవరిని కూడా వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు



చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి మృతదేహాన్ని త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్, జంగారై సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యానారాయణ, శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి, గంగా నరేందర్, రమేష్ గౌడ్, జీవన్, బిక్షపతి, మోహన్ నాయక్, రాజాసింగ్, అశోక్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, శివప్రసాద్, కుమార్ సాగర్ పాల్గొన్నారు.



## ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయించాలి

**మేడ్చల్, ప్రజాస్వరం :**

మేడ్చల్ పట్టణంలోని కెసీఆర్ పార్కు వద్ద ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయించాలని కోరుతూ ఐఎన్టీయూసీ మున్సిపల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎర్ర విజయ్ రావు ఆధ్వర్యంలో కమిషనర్ నాగిరెడ్డికి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎర్ర విజయ్ రావు మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న ఫ్లై ఓవర్ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అంబేద్కర్ విగ్రహాన్ని కెసీఆర్ పార్కులో ఏర్పాటు చేయనున్నట్లుగా తమకు తెలిసిందని అన్నారు. ఆ విధంగానే ఆటో స్టాండ్ కు అంబేద్కర్ విగ్రహం వద్ద స్థలం కేటాయించాలని కోరారు. తాము ఎన్నో రోజులుగా మేడ్చల్ పట్టణంలో ఆటో నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చంద్రయ్య గౌడ్, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగులూరి సుధాకర్, ఆటో డ్రైవర్లు నాగేందర్, ఇస్లాం, సత్యనారాయణ, కిషోర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీవర్ధన్ ఎంపిక

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**


మెదక్ జిల్లా స్థాయి అండర్ 8 బాలుర విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గీత స్కూల్ కు చెందిన శ్రీ వర్ధన్ పటేల్. 300 మీటర్లు, 50 మీటర్లు, ట్రిబుల్ జంప్ మూడు విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాధవి రామాంజనేయులు, సెక్రటరీ రామాంజనేయులు అభినందించారు. అలాగే అకాడమిక్ ఇన్చార్జిలు సుగుణాకర్, అనిత స్టీఫెన్, వ్యాయామ ఉపాధ్యాయుడు కుమార్ తదితరులు అభినందించారు.

## సృజనాత్మకతతో విద్యను అభ్యసించాలి



**దౌల్తాబాద్, నవంబర్ 22 ప్రజాస్వరం :**

విద్యార్థులకు సృజనాత్మకత నైతిక విలువలు కలిగిన విద్యాభ్యాసం ఎంతో అవసరమని అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ గడ్డమీది రేఖ స్వామి, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అఫ్జల్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ లాబరేటరీ, కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు కంప్యూటర్, సైన్స్ లాబరేటరీలతో ఎంతో నైపుణ్యం చేకూరుతుంది. తీరితోపాటు ప్రాక్టికల్స్ చేయడం ద్వారా విద్యార్థుల మేధస్సు పెరుగుతుందని తెలిపారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అన్ని సౌకర్యాలతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ఇంగ్లీష్ మాధ్యంలో బోధన జరుగుతుందన్నారు. కాబట్టి ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్న తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.



## సర్వే డేటా ఎంట్రీ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**

మెదక్ పట్టణంలో సిద్ధార్థ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శుక్రవారం డేటా ఎంట్రీ ప్రక్రియ ను ఆర్డీవో రమాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్లు తప్పుడు లేకుండా ఆన్లైన్ ఎంట్రీ నిర్వహించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల వివరాలు గోప్యంగా ఉంచాలని అన్నారు. డేటా ఎంట్రీ నమోదులు తప్పులు జరిగితే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ ఆలయ వార్షికోత్సవం

**చిన్న శంకరంపేట, నవంబర్ 21 (ప్రజాస్వరం) :**

అనువు అనువుణ పరమాత్ముడు ఉంటాడని ప్రతి ఒక్కరిలో దైవం ఉంటుందని మంచిని స్వాగతిస్తూ చెడును వదిలి పెట్టుకోవాలని తోగిట పీఠాధిపతి శ్రీ మాధవనంద సరస్వతి స్వామీజీ అన్నారు చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలో శివ పంచాయతన హనుమాన్ నవగ్రహ దేవాలయ 13 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గణపతి పూజ, అభిషేకం, చందన పూజ, నవగ్రహ పూజ, హోమం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు వార్షికోత్సవానికి పీఠాధిపతి మాధవనంద సరస్వతి స్వామీజీ హాజరయ్యారు ఆయనకు ఆలయ పూజారి అనిల్ పంతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులకు ప్రవచనాలు వినిపించి ప్రసాదాన్ని స్వామీజీ అందజేశారు అనంతరం మాజీ జెడ్పిటిసి పోతరాజు



రమణ, పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ సమయంలో ఆలయం పూర్తి అవుతుందా లేదా అన్న సంకోచం ఏర్పడ్డ సమయంలో స్వామీజీ దేవాలయానికి రావడంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా స్వామీజీ ఆశీస్సులతో దేవాలయ నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవడం జరిగిందని ప్రతి సంవత్సరం కూడా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం స్వామీజీ హాజరు కావడం చాలా సంతోషాన్నిస్తుందని గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రజెంత ప్రజలంతా కూడా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు పోతరాజు రమణ తెలిపారు, ప్రతి ఒక్కరిలో దైవ స్వరూపం ఉంటుందని అనుగుణ భగవంతుడు ఉంటాడని ప్రతి వ్యక్తి మంచిని స్వాగతిస్తూ చెడును వదులుకోవాలని ఏ రూపంలో ఉన్న భగవంతుడు ఒక్కడేనని స్వామీజీ తెలిపారు దేవాలయాలు నిర్మించడమే కాకుండా దేవాలయాలలో నిత్య పూజలు చేయాలని దేవాలయానికి వస్తే ప్రతి మనిషికి మనసు తృప్తిగా ఉంటుందని, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ తోపాటు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రాములు, బైరయ్య, జైపాల్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**

ఇటీవలే హవేలీ ఘనపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన శివాయల సిద్దయ్య, పోతరాజు సురేష్ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి కుటుంబాలను పరామర్శించి, నిత్యావసర సరుకులను ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్దన గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రామ్ చందర్రావు, వార్డ్ మెంబర్లు సతీష్, అరవింద్ ,యాదగిరి, సిద్దా గౌడ్ సీనియర్ ముదిరాజ్ నాయకులు పట్నం కిషన్, ప్రమోద్ నారా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి



## అడిషనల్ కలెక్టర్ నగేష్‌కు డీబీఎఫ్ విన్నపం

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**

75 ఏళ్ళ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని దళిత బహుజన ఫ్రంట్ శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు శంకర్, దయాసాగర్ లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలు లోకి వచ్చి 75 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఒక ఉత్సవాల జరపాలన్నారు. కోట్లాది మంది అణగారిన వర్గాల ను బానిసత్వం, దోపిడీ, పీడన, అవిద్య నుండి రాజ్యాంగం విముక్తి కల్పించిందన్నారు. భారత రాజ్యాంగం పై అవగహన పెంపొందించుకోవాలన్నారు. 75 ఏళ్ళ సందర్భంగా లోకసభ, రాజ్య సభ ఉభయ సభల సంయుక్త సమావేశాలు జరుగుతున్నందున రాష్ట్ర అసెంబ్లీ,శాసన మండలి సభల సంయుక్త సమావేశం నిర్వహించి రాజ్యాంగ స్ఫూర్తి పై చర్చించాలన్నారు. రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేయాలన్నారు.

## మల్కాపూర్ అద్భుతంగా ఉంది



**తూప్రాన్, నవంబర్ 22, ప్రజాస్వరం :**

ఒడిస్సా రాష్ట్రం సుందర్‌గడ్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు తెలంగాణలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులను భాగంగా మెదక్ జిల్లా తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామాన్ని పరిశీలించి అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. ఈ పర్యటనలో సుందర్ గడ్ జిల్లాకు చెందిన పలువురు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు వచ్చినట్లు టీజీ ఎన్ ఐ ఆర్ డి కోఆర్డినేటర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రం, ఇంకుడు గుంతలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రాక్ గార్డెన్, డంప్ యార్డ్, పలు ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. గ్రామ అభివృద్ధి విషయమై స్థానిక ప్రజా ప్రతినిధులను, యువకులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సందర్శనకు వచ్చిన ప్రతినిధులకు బతుకమ్మతో మహిళలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీపీవో యాదయ్య, ఎంపీడీవో శేషాద్రి, తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపీవో సతీష్, తాజా మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్, తాజా మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, మేకింగ్ మల్కాపూర్ యువత, మహిళలు, పాల్గొన్నారు.



## వివరాలు పక్కాగా నమోదు చేయాలి

**తూప్రాన్, నవంబర్ 22 ప్రజాస్వరం :**

సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా పక్కాగా చూసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా సర్వే పూర్తయిన మండలాల కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేటప్పుడు తప్పులు లేకుండా సరిచూసుకొని నమోదు చేయాలన్నారు. తూప్రాన్ డివిజన్లోని చేగుంట మండలంలో 99.29 శాతం కుటుంబ సర్వేను అధికారులు పూర్తి చేశారని తెలిపారు.

## డెవలప్‌మెంట్ పనులు పూర్తి చేస్తాం

### మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ

**తూప్రాన్, నవంబర్ 22, ప్రజాస్వరం :**

తూప్రాన్ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను , పెండింగ్ పనులను త్వరలోనే పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ కౌన్సిల్ సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన వైకుంఠధామానికి గేటు ఏర్పాటు, 13వ వార్డుల్లో పాత పంచాయతీ పక్కన రోడ్డు విస్తరణకు, మున్సిపల్‌లోని పలు వార్డుల్లో డ్రైనేజ్ లపై స్లాబ్ నిర్మాణం, నీటి సమస్య ఉన్న వార్డుల్లో నీటి సమస్య తీర్చేందుకు తీర్మానం చేశామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు, మేనేజర్ రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.




## హత్య కేసులో వ్యక్తి రిమాండ్

**తూప్రాన్, నవంబర్ 22 ప్రజాస్వరం :**

కొన్ని రోజుల క్రితం మెదక్ జిల్లా మనోహరబాధ్ మండలం కాళ్ళకాల్ గ్రామంలో ఓ వ్యక్తిని హత్య చేసిన నిందితుడిని పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మెదక్ జిల్లా కాలకల్ గ్రామంలో శ్రీరామ్ పాండరి అనే వ్యక్తి యొక్క ఇంటిని నిర్మాణం చేసేందుకు ప్రమోద్ పాశ్వాన్ కాంట్రాక్ట్ ఇచ్చారన్నారు. ప్రమోద్ పాస్వన్ ఆ ఇంటిని నిర్మించేందుకు తనతోపాటు పని చేసేందుకు గాను ఒరిస్సాకు చెందిన బిట్టు కుమార్ అతని భార్య పూజను పనిలో పెట్టుకున్నారు. వీరు ముగ్గురు కలిసి ఒక్కో ఇంట్లో నివసిస్తుండడంతో ప్రమోద్ పాశ్వాన్ బిట్టు కుమార్ భార్యతో అసభ్యకరంగా ప్రవర్తించడం మొదలు ఇది గమనించిన బిట్టు కుమార్ ప్రమోద్ పాశ్వాన్తో గొడవ పెట్టుకున్నాడు. ఈ గొడవలో బిట్టుకుమార్ కర్రతో ప్రమోద్ పాశ్వాన్ తలపై బలంగా కొట్టాడు. దీంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా నేరాన్ని బిట్టు కుమార్ ఒప్పుకున్నట్లు తెలిపారు. అతన్ని గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ సీఐ రంగాకృష్ణ తెలిపారు.





# ఆడబిడ్డలకు వరం..

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం యాదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని స్థానిక శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. శుక్రవారం శంకరంపేట ఆర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా శంకరంపేట ఆర్ మండలంలో కోటి 60 లక్షల రూపాయలతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి సంబంధించి చెక్కులు పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ 6 లక్షల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మాటల్లో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతుందని 470 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో కొనుగోలు చేసి రైతులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామన్నారు. సన్న వడ్లకు 500 బోనస్ కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. మెదక్ జిల్లాలో ఈరోజు జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ప్రమాదంలో మరణించిన వారికి సానుభూతి తెలియజేస్తూ మరణించిన వారికి పోస్టుమార్టం తొందరగా నిర్వహించి బాడీ త్వరగా అప్ప చెప్పే విధంగా పటిష్ఠ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని చికిత్సలు అందించి త్వరగా కోలుకునే విధంగా ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నన్,పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, శంకరంపేట రాజిరెడ్డి, గంగా నరేందర్, రమేష్ గౌడ్, జీవన్, బిక్షపతి, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# వేసిన పంట వేసి పొలాలను పాడు చేయొద్దు

### మండల వ్యవసాయ అధికారి నరేశ్

**దౌల్తాబాద్, నవంబర్ 22 ప్రజాస్వరం :**

రైతులు ఒకే రకమైన పంటలు పండించే బదులు పంట మార్పిడి చేస్తూ వాణిజ్య పంటలు పండిస్తూ ఉత్పత్తి పెంచుకొని లాభాలు పొందాలని ఆయిల్ ఫామ్ సాగు అధిక ఆదాయం పొందవచ్చని దేశవ్యాప్తంగా ఆయిల్ ఫామ్ పంటకు భారీ డిమాండ్ ఉందని రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఆయిల్ ఫామ్ సాగిపోయే అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంటల సాగు తక్కువగా ఉండేదని ప్రస్తుతం ఇక్కడ కూడా పంటను సాగు చేయడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ పంటల ద్వారా అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఆయిల్ పామ్ లో నీటి యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో పాటించడం వలన అధిక దిగుబడులు పొందవచ్చు. పామాయిల్ చెట్లు నాటిన 14 నెలలకు పూత ప్రారంభమవుతుంది.మొక్క 30 నేలలు వయసు వచ్చేవరకు లేత దశలో మగ ఆడ పుష్పాలన తప్పనిసరిగా తొలగించాలి. తద్వారా చెట్టు యొక్క మాను (మొదలు భాగం) బాగా ఊరుతుంది.తద్వారా 36 నెలల వయసులో గెలల బరువు బాగా వస్తుంది. ఎకరానికి నికరంగా ప్రతి సంవత్సరం 10 టన్నుల పామాయిల్ దిగుబడిని పొందవచ్చు. ఆయిల్ పామ్ తోటలో ఎరువుల యాజమాన్యాన్ని సరైన పద్ధతిలో పాటించడం వలన నాణ్యమైన, బరువైన గెలల దిగుబడి పొందవచ్చు. ఆడ పుష్పాలు అధికంగా వచ్చి దిగుబడి పెరిగే అవకాశం ఉంటుంది.మూడు సంవత్సరాలు దాటిన తోటలకు చెట్టుకు 2.5 కిలోల యూరియా మరియు 3 కిలోల సూపర్ ఫాస్పేట్ 2 కిలోలా పొటాష్ వేయాలని సూచించారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలోనే మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం.గెలల ఫ్యాక్టరీకి సరఫరా చేసిన మూడు రోజుల్లో నగదు రైతు ఖాతాల్లో జమవుతుంది.2025 జూన్ నాటికి నంగునూరు మండలంలో ఫ్యాక్టరీ అందుబాటులోకి రానుంది. సిద్దిపేట జిల్లాలో ఇప్పటి వరకు 11 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగులో ఉందన్నారు. కొత్తగా ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ డ్రిప్ మొక్కలకి ఇవ్వడం జరుగుతుంది. రైతులందరూ ఆయిల్ ఫామ్ సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత ఆయిల్ పాములో కోకో పంట కూడా వేసుకోవచ్చు. దీనివలన అధిక లాభాలు నికరంగా ఎకరానికి లక్ష వరకు ఆదాయం పొందవచ్చన్నారు.ఆయిల్ ఫామ్ తోటలో మూడు సంవత్సరాల వరకు అంతర పంటలు వేసుకోవచ్చు. మొక్కజొన్న, వేరుసెనగ, పప్పు, ధనియాల వంటి అనేక పంటలు సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ధాన్యం విక్రయించాలని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలన్నారు. దళారులు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రవీణ్, ఐకెపి సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# పేకాట స్థావరంపై పోలీసుల దాడి..



**దౌల్తాబాద్, నవంబర్ 22 ప్రజాస్వరం :**

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన తప్పవని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్‌దీప్, సిద్ధిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండలం గోవిందాపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరాలపై దాడి నిర్వహించి పేకాటరాయలను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవిందాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, దౌల్తాబాద్ పోలీసులు రైడ్ చేసి 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.17,223/ వేలు, 14 మోటార్ సైకిళ్ళు, 11 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మరో ఏడుగురు పరారీలో ఉన్నారని తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేకాట ఆడిన వారి వివరాలు దౌల్తాబాద్ మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కింగర్ల సురేష్( యలహా జహంగీర్), దౌల్తాబాద్ కర్రోళ్ల ప్రభు, చేగుంట దొడ్ల శివకుమార్, దౌల్తాబాద్ గుండెకాయ స్వామి, తూప్రాన్ గంతి శ్రీకాంత్, దౌల్తాబాద్ గజ్వేందర్ శ్రీనివాస్, దౌల్తాబాద్ జక్కుల నవీన్, చందాయి పట గిరిమల్ల నాగరాజు, చందాయి పేట అవుబోతు యాదగిరి, కోనాయిపల్లి పెద్దల దుర్గయ్య లను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. మరికొంతమంది సంఘటన స్థలం నుంచి పారిపోయారు.రాజా గౌడ్, శ్రీకాంత్, మహేష్,రాజు,స్వామి, ఎల్లారెడ్డి, రామా గౌడ్ వీరిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్, దౌల్తాబాద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ ద్వారా అధిక దిగుబడులు

### మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్




**దౌల్తాబాద్, నవంబర్ 22 ప్రజాస్వరం :**

ప్రతిసారి ఒకే రకమైన పంటలు పండించి నష్టపోయే కంటే ఆయిల్ ఫామ్ పంటలు పండించి అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఉద్యానవన శాఖ అధికారి రమేష్ అన్నారు.శుక్రవారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట రైతు వేదికలో ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ యొక్క సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు, ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను రైతులకు వివరించడం జరిగిందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. మిగతా అన్ని రకాల పంటలతో పోలిస్తే ఫామాయిల్ పంట రైతులకు అనేక ప్రయోజనాలను చేకూర్చుతుందన్నారు.ఆయిల్ ఫామ్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు గాని మండల వ్యవసాయ అధికారి గాని అలాగే ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధులకు గాని ఉద్యాన శాఖ అధికారులకు గానీ వారి దరఖాస్తులను అందించవలసిందిగా కోరడం జరిగిందన్నారు.మొదటి మూడు సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా రైతులకు ఆదాయం చేకూరుస్తుందన్నారు.ఫామాయిల్ పంటలో ఎటువంటి చీడపీడల బెడద ఉండకపోవడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఖచ్చితమైన మార్కెట్ సదుపాయం ఉండడం వలన పక్కా నీటి వ్యవస్థ కలిగిన రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆసక్తి కనబరచాలన్నారు.అలాగే ఉద్యాన శాఖ ద్వారా మొక్కలకు, డ్రిప్పు పరికరాలకు, నాలుగు సంవత్సరాల యాజమాన్యానికి రాయితీ లభిస్తుందన్నారు. జైన్ ఇరిగేషన్ డ్రిప్పు కంపెనీ వారు ఆయిల్ ఫామ్ తోటలో ఎరువుల యాజమాన్యాన్ని బిందు సేద్యం ద్వారా ఎలా వాడాలో చూపించడం జరిగిందన్నారు. కాబట్టి రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగుపై దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్, ఆయిల్ ఫెడ్ క్షేత్ర స్థాయి అధికారి ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరికొయ్యలను తగలబెట్టకండి

### ఏఈవో సునంద



**దౌల్తాబాద్, నవంబర్ 22 ప్రజాస్వరం :**

మండల పరిధిలోని తిర్మలాపూర్ రైతు వేదిక పరిధిలోని గ్రామాలలో వరి కొనుగోలు ఇందుప్రియల్ తిర్మలాపూర్ తదితర గ్రామాల అన్నదాతలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యాన్ని వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని ఏఈఓ సునంద అన్నారు. నాణ్యత పరిమాణాలు తేమ గురించి వివరించడం జరిగింది. అలాగే వరి కొయ్యలు కాల్చకూడదని కొయ్యలు కాల్చడం వలన భూమి లో ని పోషకాలు తగ్గుతాయి, సూక్ష్మ జీవాలు దెబ్బతిని భూమి సంతులం కోల్పోతుంది, విషవాయువులు విడుదలై భూమి సారవంతం కొల్పోతుందని వివరించడం జరిగింది. అదే మాదిరిగా ఆయిల్ పాం పంట సాగు చేయాలి అని తెలియజేయడం జరిగింది. ఈ పామాయిల్ తోటలలో మొక్కల మధ్యన అంతర పంటలుగా, మొక్క జొన్న, పత్తి, పెసర్లు, మినుములు, బొబ్బర్లు వేరుశనగ, పొద్దు తిరుగుడు, మునగ,వివిధ కూరగాయలు, పూల సాగు, మొదలగునవి పండించి రైతులు నాలుగు సంవత్సరాల వరకు ఆదాయం కూడా పొందవచ్చును అని తెలిపారు.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

శుక్రవారం 22 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm



# స్పీకర్‌దే తుదినిర్ణయం

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పుని చ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరిం చారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది.

బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూబీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు.

సంస్కృతి సంప్రదాయాల బలోపేతానికే

# లోక్ మంథన్



విదేశీ శక్తులు మనపై జులూం ప్రదర్శించాయి

దీంతో మన సంస్కృతి, భాష, సంప్రదాయాలు విధ్వంసం

రాష్ట్రపతి ముర్ము

శిల్పారామంలో లోక్ మంథన్ ప్రారంభం

హాజరైన మంత్రులు సీతక్క, జూపల్లి

హైదరాబాద్ : సంస్కృతి, సంప్రదాయాలు బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం పాటిస్తామన్నారు. శిల్పారామంలో లోక్ మంథన్ కార్యక్రమాన్ని ముర్ము ప్రారంభించారు. మంత్రులు సీతక్క, మంత్రి జూపల్లి హాజరయ్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడారు. విదేశీ శక్తులు మనపై జులూం ప్రదర్శించాయన్నారు. మన సంస్కృతి, భాష, సంప్రదాయాలను విధ్వంసం చేశాయన్నారు. భారత దేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. 2018లో రాంచీ లోక్ మంథన్లో పాల్గొనని గుర్తు చేశారు. ఆర్ఆర్ఎస్ నేత మోహన్ భగవత్, కేంద్రమంత్రి బండి సంజయ్ తదితరులు పాల్గొన్నారు

# మనుమరాలి బర్త్ డే పార్టీలో బీరు బిర్యానీ



యువతితో మంత్రి సురేఖ

మాట్లాడిన వీడియో వైరల్

కొండాపై మండిపడుతున్న నెటిజన్లు

హైదరాబాద్ : మంత్రి కొండా సురేఖ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. కొండా సురేఖ, ఓ మహిళ మధ్య జరిగిన సంభాషణ తాలూకు వీడియో ఒకటి నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. అందులో ఓ యువతితో సురేఖ మట్లాడుతూ... ఈ రోజు మా అందరికీ పండుగ ఉంది. బిర్యానీలు తెప్పిస్తున్నాం.. చిన్న పాప పేరు తోటి, మా టీమ్ టీమంతా కూడా ఇవాళ ఫుల్ ఎంజాయ్. బిర్యానీ ఉంటే బీర్ ఉంటది కదమ్మా పాపం. అఫీషియల్ సెలేబ్రేషన్ అంటే అఫీషియల్‌గా ఇచ్చేది. ఇక అన్‌అఫీషియల్‌గా అంటే.. అన్నారు.

అలాగే మరో వీడియోలో ఎవరు ఎక్కువ డ్యాన్స్ చేస్తే వాళ్లకు మందు ఎక్కువ అని మంత్రి చెప్పడం ఉంది. అయితే ఈ వీడియోలను ఎవరో సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ గా మారాయి. దీంతో కొండా సురేఖపై నెటిజన్లు మండిపడుతున్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఇలా బీరు బిర్యానీ పార్టీ చేసుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# మహబూబ్‌నగర్‌లో బీసీ కమిషన్



మహబూబ్‌నగర్ : రాష్ట్ర బీసీ కమిషన్ మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల స్థితిగతుల అధ్యయనంలో భాగంగా మహబూబ్‌నగర్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బి.సి. కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయ ప్రకాష్, తిరుమల గిరి సురేందర్, బాల లక్ష్మి బహిరంగ విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు.

ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్‌గా

# కాష్ పటేల్..?

వాషింగ్టన్ : అమెరికా అంతర్గత దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ డిప్యూటీ డైరెక్టర్‌గా కాష్ పటేల్ ను నియమించే అవకాశం ఉంది. ఈవిషయాన్ని సీఎన్ఎన్ పేర్కొంది. ఇక మాజీ ఏజెంట్ మైక్ రోగర్ పేరు ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రచార సమయం నుంచే ప్రస్తుత డైరెక్టర్ క్రిస్టఫర్ వ్రేను తొలగించే అంశంపై ట్రంప్ కసరత్తు చేస్తున్నారు. దీంతో సెనెట్ ఆమోదముద్రను పొందగల అభ్యర్థి కోసం ఆయన గాలిస్తున్నారు. ఇప్పటికే అటార్నీ జనరల్‌గా తొలుత మాట్ గయిట్జ్‌ను ఎంపిక చేసి విమర్శల పాలయ్యారు. కాగా, గయిట్జ్ పదవిని తిరస్కరించడంతో.. ఫ్లోరిడాకు చెందిన పామ్ బోండిని ఎంపిక చేశారు.

ఛత్తీస్‌గఢ్‌లో

# భారీ ఎన్‌కౌంటర్

10 మంది మావోయిస్టుల మృతి

పలు ఆయుధాలు స్వాధీనం

నవరాయపూర్ : ఛత్తీస్‌గఢ్ అటవీప్రాంతంలో మళ్లీ తుపాకుల మోతతో దద్దరిల్లింది. సుక్మా జిల్లాలో మావోయిస్టులు, భద్రతా సిబ్బంది మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 10 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఒడిశా సరిహద్దులు దాటి ఛత్తీస్‌గఢ్ లోకి మావోయిస్టులు ప్రవేశించినట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో దక్షిణ సుక్మా ప్రాంతంలో డీఆర్‌జీ బృందం శుక్రవారం తెల్లవారుజామున గాలింపు చేపట్టింది. అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న నక్కిన ప్రాంతాన్ని గుర్తించి చుట్టుముట్టింది. భద్రతా బలగాలను చూసి నక్సల్స్ వారిపై కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ఎదురుకాల్పులు జరిపారు. ఇప్పటివరకు 10 మంది మావోయిస్టుల మృతదేహాలు, మూడు ఆటోమేటిక్ రైఫిల్స్ సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.



ఆ హీరో నాతో అలా

# మాట్లాడాడు..

సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ కీలక వ్యాఖ్యలు

గతంలో ఓ సినిమా సెట్ లో.. ఈ ఘటన జరిగింది..

సినిమా: ''గతంలో ఓ సినిమా సెట్‌లో ఒక హీరో నాతో ఇబ్బందికరంగా మాట్లాడాడు. నాకు ఏదైనా ఛాన్స్ ఉందా? అన్నాడు. వెంటనే నేను నా చెప్పుల సైజు 41. ఇక్కడే చెంప పగలకొట్టనా? లేదా సెట్‌లో అందరి ముందు పగలకొట్టనా? అని అడిగా? సినిమా మాధ్యమంగా ప్రేక్షకులను అలరించాలని నేను పరిశ్రమలోకి వచ్చా. సమానత్వం, గౌరవంలో ఎక్కడా రాజీ పడకూడదనేది నా సిద్ధాంతం. ఆవిధంగానే వర్క్ చేశా'' సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ చెప్పారు. గోవాలోని పనాజీలో భారతీయ అంతర్జాతీయ సినిమా పండుగ (ఇఫ్ఫీ) వేడుకగా జరుగుతోన్న విషయం తెలిసిందే. తొలిరోజు జరిగిన వేడుకల్లో సినీ నటి, జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ పాల్గొన్నారు. 'సినీ పరిశ్రమలో మహిళల సంరక్షణ' అనే అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల చర్చనీయాంశంగా మారిన ఈ టాపిక్ గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు చర్చకు దారి తీశాయి. ఆ హీరో ఎవరై ఉంటారా? అని మాట్లాడుకుంటున్నారు.



ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం 22 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

# రాహుల్ ఒకలా.. రేవంత్ మరోలా

**సీఎంకు అదానీ ఏం ఇచ్చారో విచారణ జరగాలి**

**మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్**



హైదరాబాద్ : బస్సు తప్ప కాంగ్రెస్ హామీలన్నీ తుస్సు అని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. అదానీపై ఢిల్లీలో రాహుల్ ఒకలా మాట్లాడుతుంటే..ఇక్కడ సీఎం రేవంత్‌రెడ్డి మరోలా మాట్లాడుతున్నారని చెప్పారు. రేవంత్‌కి అదానీ ఏం ఇచ్చారో విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. పోలీసులు మా కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని, అక్రమ కేసులు పెట్టినవారికి తగిన శాస్తి జరుగుతుందని అన్నారు. దళితబంధు నిధులు విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## అర్బన్ డిజాస్టర్స్, ఆక్రమణల

# నివారణకే హైడ్రా

**చెరువులకు లేకుండా పోయిన కనెక్టవిటీ**

**డిజాస్టర్స్ లోను మార్పులు**

**కంట్రీలో పెరిగిన అర్బనైజేషన్**

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

హైదరాబాద్ : అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్ ల కోసం హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. హైదరాబాద్ అంటేనే ఒక చెరువుకు మరొక చెరువుకు కనెక్టివిటీ ఉండి గొలుసు కట్టు చెరువులుగా పేరుగాంచిన నగరం అని



హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ అన్నారు. మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్ 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బేగంపేట లోని సెస్ కార్యాలయంలో తెలంగాణ వెదర్ క్లైమేట్ సర్వీసెస్ శుక్రవారం వర్క్ షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగనాథ్ మాట్లాడుతూ.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్ ల కోసం హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. హైడ్రా జిహెచ్ఎంసీలో భాగం కాదన్నారు. హైడ్రాకు మొదటి కమిషనర్ గా ఉండటం సంతోషంగా ఉందన్నారు. జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుందన్నారు.

**పరిరక్షణే హైడ్రా లక్ష్యం**

ఆక్రమణలకు గురవుతున్న వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ పరిరక్షణకు హైడ్రా పని చేస్తుందన్నారు. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది. ఇప్పుడు కనెక్టివిటీ లేకుండా పోయిందన్నారు. నాలాలు సరిగా లేనందున గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతున్నామని అన్నారు. డిజాస్టర్స్ లో కూడా మార్పులు వస్తున్నాయి. కంట్రీలో అర్బనైజేషన్ పెరుగుతుందన్నారు. తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉందన్నారు. సిటీలో 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. హైడ్రా, ఐఎండీతో కలిసి పనిచేస్తుందన్నారు.

## విద్యుత్ ప్రాజెక్టులు

# అదానీకి కట్టబెట్టే యత్నం



**ప్రయత్నించిన సీఎం రేవంత్**

**అందుకే వర్సిటీకి రూ.100 కోట్ల విరాళం**

**రూ.12,400 కోట్లతో ఎంవోయూలు ఒప్పందం!**

**కెన్యాలో ఒప్పందాలు రద్దు చేసుకున్న అక్కడి ప్రభుత్వం**

**తెలంగాణలో ఎందుకు ఆ నిర్ణయం తీసుకోవడం లేదు**

**మాజీమంత్రి కేటీఆర్**

హైదరాబాద్: అంతర్జాతీయంగా మళ్లీ అదానీ వ్యవహారం బయటపడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస గౌరవ అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అమెరికా నుంచి ఆఫ్రికా వరకు ఇది వెలుగు చూసిందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో అదానీ వ్యాపార సామ్రాజ్యం విస్తరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడారు.

మ పార్టీ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు అదానీ తెలంగాణకు రాలేదన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలియకుండా రేవంత్‌రెడ్డి ఆయనకు రెడ్‌కార్పెట్ పరిచారా? అని ప్రశ్నించారు. రూ.12,400 కోట్లతో ఎంవోయూలు కుదుర్చుకున్నారని విమర్శించారు. విద్యుత్‌కు సంబంధించి ప్రాజెక్టులు అదానీకి అప్పగిచేందుకు సీఎం ప్రయత్నించారన్నారు. స్కిల్ యూనివర్సిటీకి ఆయన రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు. వ్యాపారవేత్తలు రూ.40వేల కోట్ల విరాళాలు ఉచితంగా ఇవ్వరని రాహుల్‌గాంధీ అన్నారని, జాతీయ పార్టీకి ఓ జాతీయ విధానం ఉండాలని, అదానీతో చేసుకున్న ఒప్పందాలను కెన్యా రద్దు చేసిందని, తెలంగాణ ప్రభుత్వ ఎందుకు ఆ నిర్ణయం తీసుకోవడం లేదు? రాహుల్‌గాంధీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# వీడిన మర్డర్ మిస్టరీ

**నిందితుడు బిట్టు కుమార్ అరెస్టు**

**భార్యతో అసభ్యంగా ప్రవర్తించనే కాంట్రాక్టర్ పాస్వన్ హత్య**

మెదక్: మర్డర్ మిస్టరిని పోలీసులు ఛేదించారు. గత శనివారం హత్య చేసి పరారైన నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా తుప్రాన్ సీఐ రంగా కృష్ణ, మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్ లు వివరాలు వెల్లడించారు. మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ గ్రామ చివరిలో శ్రీరామ్ పాండరి తన నూతన గృహ నిర్మాణ కాంట్రాక్టును ప్రమోద్ పాశ్వన్ కు ఇచ్చాడు. ఈ క్రమంలోనే అతని వద్ద బిట్టు కుమార్, భార్య పూజ పని చేస్తున్నారు. సివిల్ వర్క్ చేస్తుండగా శనివారం పాశ్వన్ పూజతో అసభ్యంగా ప్రవర్తించడంతో ఈ విషయం భర్త తో చెప్పింది. బిట్టు కోపంతో అక్కడే ఉన్న కర్రతో తలపై మోదాడు. ఈ ప్రమాదంలో పాశ్వన్ అక్కడికక్కడే మృతి చెందాడు. బిట్టు కుమార్ ఆయన భార్య, పిల్లలను తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ సుభాష్ గౌడ్, తమ పోలీస్ సిబ్బందితో కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు.




# అదానీని అరెస్టు చేయాలి

**పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**

హైదరాబాద్: అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేశారని, వెంటనే అతన్ని అరెస్టు చేయాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారని ఆరోపించారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదన్నారు. అర్హత లేక పోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారన్నారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని తెలిపారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశామన్నారు. రూ.వేల కోట్ల అవి



నీతికి పాల్పడిన అదానీపై చర్యలేవి?'' అని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు.

# ఆర్జే వెంచర్స్ ఘరానా మోసం

**600 మంది నుంచి రూ.150 కోట్లు వసూలు**

**అపార్ట్ మెంట్, ఫాంల్యాండ్ పేరిట దగా**

**న్యాయం చేయాలని బషీర్ బాగ్ సీసీఎస్ ఎదుట ధర్నా**

హైదరాబాద్ లో మరో భారీ మోసం వెలుగుచూసింది. ప్రీ లాంచింగ్ పేరిట ఆర్జే వెంచర్స్ రూ.150 కోట్ల స్కాం చేసింది. ఏకంగా 600 మందిని నిండా ముంచేసింది. బషర్ బాగ్ సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఎదుట బాధితులు




ఆందోళన చేస్తున్నారు. నారాయణఖేడ్, ఘట్కేసర్, పటాన్ చెరు ప్రాంతాల్లో అపార్ట్ మెంట్లు, ఫాంల్యాండ్ లపేరిట ప్రముఖులతో ప్రకటనలు చేయించారు. 2020 నుంచి ఇప్పటి దాకా 600 మంది దగ్గర నుంచి రూ. 20 లక్షల నుంచి 50 లక్షల వరకు కట్టించుకున్నారు. బాధితులు నాలుగేళ్ల నుంచి ఇప్పటి వరకు నిర్మాణాలు చేపట్టలేదని మండిపడుతున్నారు. ఎన్నిసార్లు అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వాపోయారు. గట్టిగా అడిగితే చెక్కులు ఇచ్చారు గానీ ఇవి కూడా బౌన్స్ అయ్యాయని తెలిపారు. దీంతో బాధితులంతా బషీర్ బాగ్ లోని సీసీఎస్ వద్ద ఆందోళనకు దిగారు. ఆర్జే వెంచర్ ఆస్తులమ్మి తమకు న్యాయం చేయాలన్నారు.

# ఉత్తరప్రదేశ్ లో ఘోరం

**ఎఫ్ సీఐ గోదాం 145 కోతులు మృతి**

**పోలీసులకు ఫిర్యాదుతో ఘటన వెలుగులోకి**

లక్నో : ఉత్తర్‌ప్రదేశ్‌లోని హాథ్రస్‌లో కోతుల మృతి ఘటన కలకలం రేపుతోంది. ఎఫ్‌సీఐ గోదాంలో 145 వానరాలు ప్రాణాలు కోల్పోయాయి. ఆలస్యంగా బయటకు వచ్చిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక నేత హర్షిత్ గౌర్ దీనిపై పోలీసులకు ఫిర్యాదు



చేశారు. తనకు తెలిసిన వ్యక్తి ఒకరు ఎఫ్‌సీఐ గోదాంలో పనిచేస్తున్నారని, కోతులను పాతిపెట్టిన విషయం ఆ ఉద్యోగి వల్లే తనకు తెలిసిందని చెప్పారు. నవంబర్ 9న ఆహారధాన్యాలకు చీడపీడలు రాకుండా రసాయనాలు పిచికారీ చేసిన తర్వాత ఆ కోతులు గోదాంలోకి ప్రవేశించి చనిపోయాయని ఆ ఉద్యోగి ద్వారా తెలిసింది అని అన్నారు. దీనిపై వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చానని చెప్పారు. ఘటన జరిగిన వెంటనే ఉద్యోగులు ఆ విషయాన్ని బయటకు చెప్పలేదని ఫిర్యాదులో ఆరోపించారు.